నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 25, ఏప్రిల్ 2024 పేజీలు: 04




# చెరువు మట్టిని దోచుకుంటున్న దళారులు..

## అధికార పార్టీ బడా ప్రజాప్రతినిధి అండతో జేసీబీలతో అక్రమ తోలకాలు?

## అధికారుల హెచ్చరికలు భేఖాతరు

**నేటి ఫోకస్ న్యూస్, మిర్యాలగూడ ఏప్రిల్ 24:**

**చెరువు మట్టిని** అక్రమార్కులు అక్రమార్కంగా తరలిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. మండలంలో రైతుల పేరు చెప్పి ఇటుక బట్టీల కోసం చెరువు లోని నల్లరేగడి మట్టిని గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి తరలిస్తున్నారు. ఇష్టానుసారంగా చెరువులోకి జెసిబి లు దింపి నల్ల మట్టిని తోడేస్తున్నారు. అక్రమానికి కాసేది అనర్థం అన్న చందంగా అక్రమ వ్యాపారానికి తెరలేపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెరువులో నుంచి నల్ల మట్టి తవ్వి విక్రయించే వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు.ప్రధానంగా వేములపల్లి మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన చెరువులో అధికార పార్టీ నాయకులు చెరువులో జెసిబి పెట్టి భారీగా నల్ల మట్టిని తొవ్వే స్తున్నారు. జెసిబిలను ఏర్పాటు చేసి మిగతా 2లో..

# గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు

- ఒకేసారి నాలుగు మండలాల్లో 8టీంలు దాడులు
- మొత్తం 150మందిపై కేసు నమోదు
- 120 మంది అరెస్ట్.. 840 బైండోవర్

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 24:**

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు విస్తృతస్థాయిలో దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఎక్సైజ్ పరిధిలోని వివిధ మండలాలతో పాటు గ్రామాలలో విస్తృతస్థాయిలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పలువురుపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని వరంగల్ డిప్యూటీ కమిషనర్ మిగతా 2లో..



# సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి రియల్టర్ రాజేందర్

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) -ఏప్రిల్ 24:**

**తొర్రూర్ డివిజన్** కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ బుధవారం వరంగల్‌లో జరిగిన బహిరంగ సభలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేందర్ యాదవ్ కు సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మిగతా 2లో..






# ఇంటర్‌లో మెరిసిన విద్యా కుసుమాలు

- రాష్ట్రంలో 11వ స్థానం..
- జిల్లా మొదటి స్థానంలో నిలిచిన మాడుగులపల్లి కే.జీ.వీ.బీ

**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 24:**

మాడుగులపల్లి మండలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం ఫలితాలలో నల్గొండ జిల్లా కే.జీ.వీ.బీలో మొదటి స్థానంలో నిలిచింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 46% రెండవ సంవత్సరం లో 87% ఉత్తీర్ణత సాధించింది. ఇంటర్మీడియట్ రెండవ సంవత్స రం లో బి.జ్యోత్స్న ఎం.పీ.సీ గ్రూపు 974/1000 తో స్టేట్ కే.జీ.బీ.వీ 11వ స్థానం, డిస్టిక్ కే.జీ.బీ.వీ లో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే బి.అంజలి 932/1000 బై.పీ.సీలో డిస్టిక్ కే.జీ.వీ.బీ లో మొదటి స్థానంలో నిలిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ఆర్.ధనలక్ష్మి 409/ 440 జిల్లా కే.జీ.బీ.వీ లో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే ఎం.పీ.సీ లో ఆర్.పూజిత 955, తులసి 922, బై.పీ.సీ లో మేఘన 911, గౌతమి 845 తో రెండవ మూడవ స్థానం లో ఉన్నారు. ఉత్తీర్ణత సాధించిన అందరి విద్యార్థినిలకు అభినందనలు తెలిపిన స్పెషల్ ఆఫీసర్ సునీత మరియు సిబ్బంది.

# ఇంటర్ ఫలితాల్లో ఉజ్వల విద్యార్థుల ర్యాంకుల మోత

**ఉమ్మడి మెదక్ (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -భామిని రఘుపతి:**

బుధవారం నాడు విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సదాశివపేట పట్టణంలోని ఉజ్వల కళాశాల విద్యార్థులు పట్టణ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి పట్టణంలోనే చరిత్ర సృష్టించారు. సీనియర్ ఎంపీసీలో ఏం వైష్ణవి 983 మార్కులతో పట్టణంలోనే ఫస్ట్ ర్యాంకు బీబీసీ వన్ లో నేహా ఫిర్దోస్ 435 బై 440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకును సీఈసీ ఫస్ట్ లో అక్షిత 457/500 మార్కులతో టౌన్ ఫస్ట్ ర్యాంకును ఎంపీసీ ఫస్ట్ లో 452 బై 470 మార్కులతో మోమినబేగం టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించి విజయ కేతనాన్ని ఎగురవేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కోచింగ్ శ్రీనివాస్ అధ్యక్షతన ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పట్టణంలోని ఎంపీసీ బైపిసి సిఇసి మూడు గ్రూపుల్లో కూడా ఉజ్వల విద్యార్థులే టౌన్ ఫస్ట్ ర్యాంకును మరియు టౌన్ సెకండ ర్యాంకును సాధించడం అనేది కేవలం ఉజ్వల విద్యార్థులకి ఇది సాధ్యమని నేర్పించారన్నారు భవిష్యత్తులో కూడా ఇదే విధంగా చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిల్వాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోల వెంకటేశం వయసు ప్రిన్సిపాల్ రఘువర్ధన్ రెడ్డి డైరెక్టర్లు అమరేందర్ రెడ్డి ఎం.నాగనాథ్ పాల్గొన్నారు.




# చెరువు మట్టిని దోచుకుంటున్న దళారులు




(మొదటిపేజీ తరువాయి..)

చెరువుల్లో మట్టితోవ్వడం నిషేధం . చెరువుల్లో మట్టి తవ్వకాలకు ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవు. ఒకవేళ ప్రభుత్వం పూడిక మట్టి తొలగింపునకు అనుమతులు ఇచ్చిన కేవలం రైతులు నిర్దేశిత మేర మట్టిని గడ్డపారతో తవ్వి ఎడ్లబండ్లపై తరలించు కోవాలి. కానీ ప్రభుత్వం ఇందుకు కూడా అనుమతి ఇవ్వలేదు. కొంతమంది దళారు లు రైతుల పేర్లు చెప్పి జెసిపిల, ట్రాక్టర్లను భారీ సంఖ్యలో మోహరించి మట్టిని ఏదేచ్ఛగా తవ్వేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు . ఒక్కొక్క ట్రాక్టర్ మట్టికి వెయ్యి నుంచి 1500 రూపాయలకు అమ్ముకుంటున్నారు. ఈ తతంగం అంతా భీమారం, సూర్యాపేట రహదారిపై జరుగుతుంటే ఇటు అధికారులు అటు పోలీసులు పట్టించుకోకపోవడం ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అర్ధరాత్రి మట్టి తరలింపు...**

చెరువులో నల్లరేగడి తరలింపుకు వ్యాపారులు ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదు అర్ధరాత్రి వందల సంఖ్యలో ట్రాక్టర్లు ,జెసిపి సహాయంతో చెరువుల్లో తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రంతా చెరువుల నుంచి మట్టిని తరలించి తమకు అనుకూలంగా ఉన్నచోట డంపు చేస్తున్నారు. ఈ తంతు స్థానికంగా ఉన్న కొందరు అధికార పార్టీ నాయకులు కొనసాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ మట్టిని రైతులకు కాకుండా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఈ మట్టి తోలుకోవడానికి ప్రభుత్వ అనుమతులతో పాటు గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాల్సి ఉండగా ఎలాంటి అనుమ తులు తీసుకోకుండానే ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇంతలా మట్టి అక్రమ రవాణా జరుగుతుంటే రెవెన్యూ అధికారులు కన్నెత్తి కూడా చూడకుండా వ్యాపారులకు వత్తాసు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తు న్నారు. మట్టితోవి స్మగ్లింగుకు పాల్పడుతున్న వ్యాపారుల జెసిపిల యజమానులపై చర్యలు తీసుకోవాలని గ్రామంలోని రైతులు కోరుతున్నారు. ఇరిగేషన్ అధికారులు జెసిపి భూయజమాని పై కేసు నమోదు చేశారు. అయినా



GOVERNMENT OF TELANGANA
IRRIGATION AND CAD (P.W) DEPARTMENT

From:
Sri. R. Janardhan, BTech,
Deputy Executive Engineer,
Irrigation Sub Division No-3
Miryalaguda , Nalgonda Dist

To,
The Revenue Divisional Officer,
Miryalaguda,
Nalgonda District.

Letter.No. DEE/Irrigation Sub Div No-3/MLG/24-25/ 149 Dt. 22.04.2024.

Sir,

Sub: -Silt removal and dumping in shikham land of Chinna chervu, Vemulapally(V&M), Nalgonda dist, Complaint also lodged in Police station Vemulapally on 22.04.2024 (copy enclosed.) Requesting to book the bindover case against JCB operators to protect the water bodies in Vemulapally, Madugulapally, Miryalaguda, Damaracherla Mandal Request regarding.

*****

During site inspection of Chinna chervu, Vemulapally (V&M)on 22.04.2024 it has been observed that the silt is being excavated from tank bed of Chinna chervu, Vemulapally(V&M) and dumped in Shikham Land. The dumping soil is kept to sale to to Brick industries with out taking permissions from mining department.

We are regularly monitoring the tanks by providing staff , but the JCB operators are working during night hours . I here with requesting that kindly book the bindover case against JCB operators to avoid illegal entry in to the minor Tanks. The person kept JCB in the Chinna chervu is Kodidela lingaiah, Kethepally (M), (Ph no.9398573840).

Thanking you sir,

Encl:1. Complaint copy
2. Photos of dumping and JCBs.

Yours faithfully,
22/4/24
Deputy Executive Engineer
Irrigation Sub Division No-3
Miryalaguda

Copy submitted to Deputy Superintendent of Police Miryalaguda Rural , Nalgonda Dist. for Information.
Copy submitted to Tahsildar, Madugulapally (M),Nalgonda Dist. for information.
Copy submitted to Tahsildar, Damaracherla (M), Nalgonda Dist for information.
Copy submitted to Tahsildar, Miryalaguda (M), Nalgonda Dist for information.
Copy submitted to Tahsildar, Vemulapally (M), Nalgonda Dist for information.
Copy submitted to Executive Engineer, Irrigation Division No-3, Miryalaguda for information.

అధికార పార్టీ బడ ప్రజా ప్రతినిధి అండదండతో మట్టి అక్రమ రవాణాలను కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**కేసు నమోదు చేశాం..: ఏయి సాయి రెడ్డి**

చెరువులో ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న జెసిబి సదురు వ్యక్తిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చెరువులో మట్టి తో తవ్వేందుకు ఎలాంటి అనుమతులు లేవని చెప్పారు. అక్రమార్కులు ఎప్పుడైనా మట్టి తవ్వకాలు చేపడితే ఫిర్యాదు చేయాలని వేములపల్లి ఇరిగేషన్ ఏయి సాయి రెడ్డి తెలిపారు



## సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి
# రియల్టర్ రాజేందర్

(మొదటిపేజీ తరువాయి..)

ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తొర్రూరు పట్టణ అభివృద్ధికి రాజేందర్ సేవలు ఎంతో ఉపయోగపడాలన్నారు. సామాజిక సేవలు చేస్తూ ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలిచిన రాజేందర్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించాలని కోరారు. రాజేందర్ కు కాంగ్రెస్ పార్టీ సమూచిత స్థానం కల్పిస్తుందన్నారు.



## గుడుంబా స్థావరాలపై
# విస్తృత దాడులు

(మొదటిపేజీ తరువాయి..)

అంజన్ రావు తెలిపారు. బుధవారం తొరూర్ ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అంజాన్ రావు మాట్లాడుతూ..ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు సారధ్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఎక్సైజ్ స్టేషన్,స్పెషల్ ఆఫీసర్ ఆర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పరిధిలోని నాటు సారాయి నిర్మూలనకు విస్తృత దాడులు నిర్వహించటం జరిగిందని డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు అన్నారు. తొర్రూరు స్టేషన్ పరిధిలోని దుబ్బతండా,తానియా తండా, తుల్య తండా,సోమరపు కుంట తండా.. గుండెపూడి, వీరారం, జరుపుల తండా, తావుల తండా, జలావత తండా, జండాల తండా, బోత్తల తండా, ఆకసీట్, మేత్య తండా, దేఖ్య తండా, తూర్పు తండా, చారితండా, పడనుటి గూడెం గ్రామాలలో మొత్తం 8 టీములుగా విడిపోయి నాలుగు మండలాలలో దాడులు నిర్వహించి 24 వ్యక్తులపై కేసులు నమోదు చేసి, 14 మందిని అదుపులోకి తీసుకొన్నామని తెలిపారు. మరియు 140 లీటర్ల నాటు సారాయిని, 500 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకొని,10, 20 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు మొత్తం 150 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 120 అరెస్ట్ చేశామని,1150 లీటర్ల నాటు సారాయి, 35150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని,2280 కిలోల బెల్లం,210 కిలోల పటిక, 563 లీటర్ల మద్యం,17 ద్విచక్ర వాహనంలు,స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా 840 మందిని ఎమ్మార్వో ముందు బైండవర్ చేశామని, మొత్తం స్వాధీనం చేసుకున్న విలువ 59 లక్షల 30 వేలు ఉంటుందని డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు తెలిపారు. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఏఈఎస్ ఆర్ ప్రవీణ్, ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్, పాలకుర్తి సీఐ సంతోష్ రెడ్డి, మహబూబాబాద్ సిఐ చిరంజీవి, గూడూర్ సిఐ బిక్షపతి,డిటిఎఫ్ సిఐ నీరజ,ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగేశ్వరరావు,వరంగల్ అర్బన్ సీఐ,తొర్రూర్ ఎస్సై తిరుపతి, అనిల్, డిటిఎఫ్ ఎస్ఐ కిరీటి, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



### కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే

# ఓటు వేయండి

### ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం ఉప్పల్ డివిజన్ సత్యనగర్ ,న్యూ శాంతి నగర్ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





### నేడు తొర్రూర్‌లో పార్లమెంటు ఎన్నికల

# సన్నాహక సమావేశం

- హాజరుకానున్న మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 24:**

మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన పట్టణ కేంద్రంలోని పాల కేంద్రం వద్ద పి ఎస్ ఆర్ స్కూల్ సమీపంలో గల స్థలంలో నేటి సాయంత్రం నాలుగు గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంట్ ఎన్నికల పాలకుర్తి నియోజకవర్గ సన్నాహక సమావేశానికి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు అన్ని నియోజకవర్గ ఇన్చార్జులు లు జడ్పిటిసిలు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మాజీ వార్డు మెంబర్లు, మాది రైతుబంధు అధ్యక్షులు, సభ్యులు పిఏసిఎస్ డైరెక్టర్లు గ్రామాల ముఖ్య నాయకులు, జిల్లా మండల స్థాయి నాయకులు, తొర్రూరు పట్టణ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, వివిధ స్థాయి పార్టీ నాయకులు, సకాలంలో పాల్గొని ఈ సన్నాక సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటర్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో సమత కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) -ఏప్రిల్ 24:**

తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఇంటర్ పరీక్ష ఫలితాలు ప్రకటించిన సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన సమత జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని ఆ కాలేజీ కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీసీ సెకండ్ ఇయర్ లో 952/100 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంకు సాధించిన ఎన్ శివానంద్ ను, 906 /100 మార్కులు సాధించిన జి రాజేష్ ను, బైపిసి మొదటి సంవత్సరంలో 889/1000 మార్కులు సాధించిన ఎండి అఫీఫా ను, 810/1000 మార్కులు సాధించిన డి సంగీత ను, బైపిసి మొదటి సంవత్సరంలో 400/440 మార్కులు సాధించిన ఏ బాలకృష్ణ ను, %జుజుజ% లో 747/1000 మార్కులు సాధించిన డి రమ్యల ను మంచి మార్కులు సాధించి అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ జే రవీందర్ రెడ్డి అధ్యాపకుల బృందంతో కలిసి అభినందించారు.

### సిఎం రేవంత్ కార్నర్ మీటింగ్‌ను

# విజయవంతం చేయండి

- అన్న నగర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్
- కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్
- జయలక్ష్మి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశం..



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో నేడు (గురువారం) సిఎం రేవంత్ రెడ్డి పర్యటించ సున్నారని, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ వెల్లడించారు. నియోజకవర్గ బై ఎలక్షన్ ఇం ఛార్జి పల్లె లక్ష్మణ్ గౌడ్ తో కలిసి బుధవారం సాయంత్రం ఆయన అన్న నగర్‌లో ఏర్పాట్ల ను పరిశీలించారు. సిఎం రేవంత్ ఈ రోజు సాయంత్రం 6 గంటలకు 3వ వార్డు అన్న నగర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ లో పాల్గొం టారన్నారు. నియోజవర్గ పరిధిలోని ప్రతి నాయకుడు, కార్యకర్తలు పాల్గొని మీటింగ్ ను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునచ్చారు. కంటోన్మెంట్ నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున కంటోన్మెంట్ లో కూడా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృధి జరుగుతుందని చెప్పారు. ఇంఛార్జి పల్లె లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డాక 6 గ్యారెంటీలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలను పొందుతున్నారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





### సీఎం బహిరంగ సభకు తరలిన

# కాంగ్రెస్ నాయకులు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 24:**

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో తొర్రూరు మండలంతో పాటు పట్టణం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. బహిరంగ సభకు తరలి వెళ్తున్న బస్సులను తొర్రూరుకు చెందిన ప్రముఖ రియాల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.అశోక్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దొంగరి రేవతి, భూసాని రాము,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,నాయకులు మొగుళ్ల అశోక్ గౌడ్, నడిగడ్డ శ్రీనివాస్, దొంగరి శంకర్, ముద్దసాని సురేష్, వెంకటాచారి, దీకొండ మధు, కల్లూరి కుశాల్,బిజ్జాల అనిల్, మనోహర్, వెంకన్న యాదవ్, వినోద్ కుమార్, రామ్మోహన్ రెడ్డి,మంగళపల్లి స్వామి, నాగరబోయిన మహేష్,పుట్ట వెంకన్న, అభిరామ్, రమేష్, ప్రవీణ్ రెడ్డి, అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఒక మంచి నాయకుడిని కోల్పోయిన తెలంగాణ ప్రజలు

**ఇది కేసీఆర్ ఓటమి కాదు** తెలంగాణ ప్రజలు ఓడిపోయారు.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గోస లు పడుతున్నారు. పంటలు ఎండిపోయి రైతాంగం తల్లడిల్లి పోతుంది. తినే అన్నంలో మట్టి ఏసుకున్నరు. ఇంకా సుద్ధాం రేవంత్ రెడ్డి పాలన ఎలా ఉంటుందో ఆరు గ్యారెంటీలను ఎన్ని నెలల్లో నెరవేరుస్తారో.. దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్న సంక్షేమాన్ని కాంక్షించే పాలకుడే నిజమైన, నికార్సైన దేశ భక్తుడు. ఆ విధంగా చూస్తే రైతును ప్రాణంగా చూసుకుంటున్న తెలంగాణ రథసారధి కేసీఆర్ గారే నిజమైన దేశభక్తుడు. దేశభక్తి అంటే నిత్యం తప్పుడు ప్రచారాలు చేయడం కాదు. దేశభక్తి అంటే ప్రజల క్షేమాన్ని కాంక్షించడం. వారి మంచి కోసం నిత్యం మథనపడడం. అది కేసీఆర్ గారిలో పుష్కలంగా కనిపిస్తుంది. పాజిటివ్‌గా ఆలోచించే వాళ్లకు, సమాజాన్ని ప్రేమించే వాళ్లకు మాత్రమే కేసీఆర్ గారి ఆలోచనలు, ఆయన పథకాలు అర్ధమవుతయి. చిల్లర మాటలు మాట్లాడి అదే రాజకీయం అనుకునే వాళ్లకు కేసీఆర్ ఆలోచన, ఆచరణ అర్ధమయ్యే అవకాశం లేదు. తెలంగాణ ఏమై పోయినా ఫర్వాలేదు కాని కేసీఆర్ అధికారంలో ఉండొద్దని ఆలోచించే మూరులు తప్ప తెలంగాణ ప్రజలందరూ సంతోషంగానే ఉన్నరు. ప్రజలందరి సమస్యలను ఒకేసారి పరిష్కరించడం ఏ పాలకుడికీ సాధ్యం కాదు. ఒకప్పుడు తెలంగాణ ఎలా ఉంది? ఇప్పుడు ఎలా ఉంది? అనేది నేల మీద నడిచే ప్రతి ఒక్కరికీ తెలుసు. సరైన పాలకుడు లేక నానా కష్టాలు పడుతున్న రాష్ట్రాలు, దేశాలు చాలా ఉన్నయి. తెలంగాణ గురించి విషాన్ని చిమ్మే వాళ్ళ మాటలు పొరపాటున నమ్మితే మళ్ళీ తెలంగాణ మరో 20 ఏళ్ళు వెనక్కిపోతుంది. తెలంగాణ వ్యతిరేకులు ఒక్కటవుతున్నరు. తెలంగాణ ప్రేమికులందరూ ఏకం కాకపోతే నష్టం తెలంగాణ ప్రజలకే...

1996-2000 మధ్యలో తెలంగాణ నినాదం ఎత్తిన వారిని నక్సలైట్ అని ముద్రించి భూటకపు ఎన్కౌంటర్‌లతో వారిని తుది ముట్టిస్తున్న రోజులు గద్దర్ లాంటి వ్యక్తులు చావు అంచుల వరకు వెళ్లి బ్రతికి బట్టకట్టిన రోజులు బెల్లి లాలితను కిరాతకంగా మట్టు పెట్టిన రోజులు అలాంటి సమయంలో తెలంగాణ అనే పదం ఉచ్చరించాలి అంటేనే తెలంగాణ నేతలు భయపడే రోజుల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల భూటకపు ఎన్కౌంటర్‌ల పట్ల నాడు రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గొంతెత్తాడు కేసీఆర్ గారు ఇది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుచించలేదు. నాడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాణ్ణి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ చంద్రబాబు అడ్డుపడటం కేసీఆర్ గారిలో మరింత కసిని పెంచింది.. మెల్లగా తెలంగాణ నేతలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో చంద్రబాబు నాయుడు కేసీఆర్ గారిని మంత్రి వర్గం నుండి తప్పించి డిప్యూటీ స్పీకర్‌ని చేశాడు. అయినప్పటికీ తెలంగాణ అంశంలో కేసీఆర్ గారు వెనక్కి తగ్గలేదు ఎంతో మంది మేధావులను కలిశారు ఆ సమయంలోనే ప్రో జయశంకర్ సార్ కు దగ్గరయ్యారు...రోజులు నెలలు తరబడి చర్చలు జరిపారు మామూలుగా రాజకీయ నాయకులకు దూరంగా ఉండే ప్రో. జయశంకర్ సార్ కేసీఆర్ గారి పట్టుదలను చూసి ఆయనతో కలిసి ప్రయాణించడానికి సిద్ధపడ్డారు..ఇక కేసీఆర్ గారు చంద్రబాబు నాయుడు మీద నేరుగా అసెంబ్లీ లోనే తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల పైన గళం ఎత్తాడు...ఆనాడే చంద్రబాబు నాయుడికి చుక్కలు చూపించాడు.

ఆత్మగౌరవంతో తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి అనతి కాలంలోనే తెలంగాణ వాదాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో సఫలం అయ్యారు. ఇది నాడు జరిగిన సంగతి...మీరన్నట్లు మంత్రి పదవి మీద కేసీఆర్ గారికి వ్యామోహమే ఉంటే యుపిఏ హయాంలో క్యాబినెట్ మినిస్టర్‌గా ఉన్న కేసీఆర్ గారు తెలంగాణ కోసం రాజీనామా చేసి మళ్ళీ ఉప ఎన్నికలకు పోయేవారే కాదు.. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆషామాషీ నాయకుడు కాదు..దశాబ్దాలుగా ఎవరికి సాధ్యం కాని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడు...తెలంగాణ పట్ల పూర్తి నిబద్ధత కలిగిన నాయకుడు కాబట్టే కనీసం మూడు దశాబ్దాల సమయం తీసుకునే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టు మూడేళ్ళ కాలంలోనే పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేశారు...రైతులకు కష్టాలను దూరం చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారు. ఒక ఉద్యమం విజయం సాదించాలంటే ఓపిక కావాలి,వ్యూహం కావాలి,నేర్పు కావాలి,సమస్య తీవ్రతను ప్రజలకు అర్ధమయ్యేలా వివరించే చతురత కావాలి,ఎత్తుపల్లాలను అదిరోహించే శక్తి కావాలి ఇవన్నీ ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరగలుగుతారు. ఇవన్నీ ఉన్నవాడే కేసీఆర్ ఒక ఉద్యమం ప్రజల్లోకి వెళ్ళిందంటే దాన్ని ఆపేవాడే ఉండడు.ఆ ప్రజల్లోకి తీసుకెల్లేవాడికోసం తెలంగాణా ఎదురుచూసింది.జయశంకర్ సార్ చెప్పినట్టు కేసీఆర్ మాత్రమే ఈ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించ గలడు అని సర్ అన్నడు. ఉద్యమం చల్లారుతుందనుకుంటున్న ప్రతీసారీ రాజీనామాలు,లేదా ఇంకోరూపంలో ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసాడు. గల్లీల అరిస్తే డిల్లీ పీఠం కదిలేలా చేసాడు.యావత్ తెలంగాణా ను ఏకం చేసిండు. ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడిండు. డిల్లీలో గడపగడపకు తిరిగి తెలంగాణా తల్లి సంకెళ్ళను తెంపిండు.అలాంటి వ్యక్తి తెలంగాణాను నాశనం చేస్తాడు అనుకోవడం మూర్కత్వం తప్ప ఏమవుతుంది..

కొందరు మూర్కశిఖామనుల ముఠా రాష్ట్రంల మోపైంది. ఉద్యమ సమయాన ఎమ్మెల్యే సీటు,మంత్రి పదవిపోతే మేం బ్రతకలేమని ఉద్యమాన్ని అణచివేయజూసిర్రు.అన్ని తెలిసిన ఓ మేదావి అమెరికా ఇమానం ఎక్కిదిగంగనే ఇగురం తప్పిండు.మన ఇంటి కూర వద్దని పక్కింటి కూరకు ఆశపడ్డడు..బాగు చేస్త జనాన్ని ఉద్దరిస్త అని మూర్కుల ముఠాను వెంటేసుకిని టెంటేసుకుని ఆడొకన్ని ఆడొకన్ని పట్టుకుని తెలంగాణాను ఆగం పట్టింస్తండు ఆ మేదావి.. సుదీర్గ లక్ష్యం పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానం కేసీఆర్ ఎక్కడా రాజీపడలే,తన జీవిత మంతా తెలంగాణా కోసమే గడిపిండు.తన ప్రతీ కదలిక తెలంగాణా కోసమే జరిపిండు.ఒక బక్కమనిషి పోరాటం యావత్ ప్రపంచాన్నే తెలంగాణా వైపు చూసేలా చేసింది అలాంటి గొప్ప మనిషి తాను పోరాడి సాదించిన తెలంగాణాను ఆగంపట్టిస్తడా అసలు అలా వాదిస్తున్న ఈ మూర్కుల ముఠాకు బుద్దుందా..!! విమర్శలు ఆయనకు కొత్తకాదు.బహూషా ఈ దేశంలో ఈయనకున్నంత మంది శత్రువులు (రాజకీయంగా)ఎవ్వరికి ఉండకపోవచ్చు. తెల్లారిలేస్తే కేసీఆర్ నే వారి టార్గెట్ .ఐతే ఈ విమర్శ అనేది కొంచెం వివరణాత్మకంగా ఉండాలి కానీ ఈ మూర్కుల ముఠా చేసే విమర్శలు అర్దం పర్దం లేనివి.ఒక ఆరోపణ చేస్తరు దాన్ని నిరూపించరు.అడ్డదిడ్డంగా మాట్లాడుతరు.ఒక ముఖ్యమంత్రి గా ఉన్న వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు కొంత విజ్ఞత అవసరం.ఆ విజ్ఞతను కోల్పోయి వికృత చేష్టలతో మూర్కులుగా మిగిలిపోతున్నరు. ఎవరో చెప్పేది కాదు కేసీఆర్ ఏంటో చరిత్ర చెబుతుంది. ఆయన్ను ఎంత అణగదొక్కాలని చూస్తే అంతకు రెట్టించిన వేగంతో పైకి లెస్తడు..ఇది చరిత్ర చెబుతున్న నిజం..



-ఆలేటి రమేష్
సెల్: 99487 98982

## మాదిగల ఆత్మగౌరవమే మాకు ముఖ్యం

- **ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడగొట్టాలి**
- **సుమారు కోటి జనాభా ఉన్న మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేస్తుంది**
- **మాదిగల ఆత్మగౌరవం కోసం ఈనెల 25న తన నామినేషన్: సర్వే సత్యనారాయణ**
- **ఈ పార్లమెంట్ ఎన్నికలు మాదిగల ఆత్మగౌరవ ఎన్నికలు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సమాజంలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలను, కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేయాలని చూస్తున్నారని, మాదిగల అందరూ ఏకం కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మాదిగలను



అణచివేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీపై యుద్ధం మొదలుపెట్టిన, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై ఒక రేంజ్ లో విరుచుకుపడ్డారు. 3 ఎస్సీ రిజర్వుడు పార్లమెంటు స్థానాలలో, మరియు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాలలో మాదిగల కు టికెట్ ఇవ్వకుండా, మాదిగలను చట్టసభల్లోకి వెళ్ళకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. మాదిగల ఆత్మగౌరవం కొరకు, ఈనెల 25వ తేదీన మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానానికి, కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు విశ్వాసనియా సమాచారం. మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఒకపక్క మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహ, మరో పక్క కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ లు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులతో సంప్రదింపులు జరిపిన కూడా, మాదిగలకు న్యాయం జరిగేటట్లు లేదని, మాదిగల ఆత్మగౌరవమే మాకు శరణ్యం అంటూ నామినేషన్ వేస్తున్నారు. ఏది ఏమైనా భవిష్యత్తులో మాదిగలు చట్టసభలోకి వెళ్లాలంటే, కాంగ్రెస్ ఎస్సీ రిజర్వుడు అభ్యర్థుల్ను ముగ్గురిని ఘోరంగా ఓడగొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఎన్నికలని మాయ అందరూ ఐక్యమత్యంతో ఉండి మనః వాటాను దక్కించుకోవాలని మాదిగలకు పిలుపునిచ్చారు. సుమారుగా కోటి జనాభా ఉన్న మాదిగలకు ఎమ్మెల్యే, ఎంపీ, స్థానాలలో వివక్షత, మరి అదే విధంగా మంత్రివర్గంలో వివక్షత, ఇవన్నీటికి మూల కారణం ఒకటే, ఎస్సీ రిజర్వుడు లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడగొట్టితే మాత్రమే మరొకసారి మాదిగలకు అవకాశం వస్తుందని ఆయన మాధులకు విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్‌కి భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమా నికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఆధ్వర్యం లో భారీగా తరలి వెళ్లిన నాచారం పార్టీ శ్రేణులు ఈ కార్య క్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్, భూపాల్ రెడ్డి, వేముల మారయ్య, గగూర అశోక్, కట్ట బుచ్చన్న గౌడ్, దేవులపల్లి యాదగిరి,మహిళా నాయకురాలు ప్రీతి రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

